రాళ్లచెరువులో ఆక్రమణలు తొలగింపు

విశాలాంధ్ర-భోగాపురం : రెవెన్యూ అధికారులు రాళ్ల చెరువులో ఆక్రమణలను శనివారం తొలగించారు. ముంజేరు గ్రామ రెవెన్యూ పరిధిలోని రాళ్ల చెరువులో కొందరు సుమారు ఎకరా వరకు ఆక్రమించుకొని ఫెన్సింగ్ వేస్తున్నట్టు గ్రామస్తులు రెవిన్యూ అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయం పత్రికల్లో రావడంతో తహసిల్దార్ ఎం సురేష్ స్పందించారు. గ్రామ రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు అక్కడికి చేరుకొని ఆక్రమణదారులు వేసిన ఫెన్సింగ్ పోల్స్‌ను తొలగించారు. ఇకపై ఆక్రమణలు సాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అక్రమణ దారులను హెచ్చరించారు. దీనిపై పూర్తి నివేదికను తహసిల్దార్ కు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఐసియులో పేషెంట్‌కి పింఛను పంపిణీ

విశాలాంధ్ర-నెల్లిమర్ల : నెల్లిమర్ల మండలం సీతారామునిపేట పంచాయతీ పరిధిలోని సచివాలయ పంచాయతీ కార్యదర్శి బంగారు రాజు శనివారం విజయనగరం వెంకటరామ హాస్పిటల్‌కి వెళ్లి సామాజిక పింఛను లబ్దిదారునికి అందజేశారు. నెల్లిమర్ల మండలం సీతారాముని పేట పంచాయతీకి చెందిన బూర్లి సత్యం అనారోగ్యం కారణంగా విజయనగరం వెంకటరామ హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్నారు. దీంతో బూర్లి సత్యంకి ప్రతినెలా ఇవ్వాల్సిన పింఛన్‌ను సచివాలయ పంచాయతీ కార్యదర్శి బంగారు రాజు సీతారామునిపేట నుంచి విజయనగరం. వెంకట రామ హాస్పిటల్‌కి వెళ్లి ఐసియులో ఆపస్మారక స్థితిలో ఉన్న అతనికి అందజేశారు. దీనిపై బంగారు రాజుని పలువురు అభినందించారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు : కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఇంటర్ మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తనిఖీ చేశారు. శనివారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో విజయనగరం పట్టణంలోని శ్రీ చైతన్య, గాయత్రి కళాశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడి వసతులను, వైద్య త్రాగునీటి సదుపాయాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల ఛీఫ్ సూపరింటిండెంట్లతో మాట్లాడి విద్యార్థుల హాజరు శాతంపై ఆరా తీశారు. కొన్నిచోట్ల తరగతి గదుల్లో వెలుగు తక్కువగా ఉండటంతో, వెంటనే లైటింగ్ ఏర్పాటు చేయాలని, విద్యార్థుల సీటింగ్ విధానాన్ని మార్చాలని సూచించారు. మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం ఇవ్వకుండా అన్ని జాగ్రత్తలను తీసుకొని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో తాహసీల్దార్ కూర్మనాధరావు, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు కె.అప్పారావు పాల్గొన్నారు.

పెన్షన్ల పంపిణీని ఈఓపిఆర్‌డి పరిశీలన

విశాలాంధ్ర-డెంకాడ : డెంకాడ మండలం పెదతాడివాడ, డెంకాడ పంచాయతీ చందకపేట, సింగవరం గ్రామపంచాయతీ లో పెన్షన్ పంపిణీ ఈ ఓ పి ఆర్ డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పరిశీలించడమైనది మండలంలో మొత్తం 8023 పెన్షన్ ఉండగా ఉదయం 11 గంటలకు 7728 పెన్షన్‌లు 97% పంపిని చేయడం అయింది అనంతరం డోర్ టు డోర్ గార్బేజ్ కలెక్షన్ విషయమై గృహ యజమానులకు అవగాహన కల్పించడం అయినది ఆయన తెలిపారు అనంతరం డెంకాడ గ్రామపంచాయతీలో కొంత నీటికొరత ఉండడం తో చంపవతి నదిలో వుండే నుయ్యిని పరిశీలించి డి ఈ ఆర్డబ్ల్యూఎస్ జేఈ, ఆర్డబ్ల్యూఎస్ వారు, పంచాయతీ కార్యదర్శి వారికి తగు సూచనలు జారిచేయడం అయింది ఈ కార్యక్రమంలో సింహాచలం, వార్డ్ మెంబర్లు, గ్రామపెద్దలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారు పాల్గొనడమైనది.

సీఐ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత వారోత్సవాలకు విశేష స్పందన

విశాలాంధ్ర-బొబ్బిలి : ఈనెల 1 నుండి 8 వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలు సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు శనివారం పట్టణ సీఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా సాధికారత వారోత్సవాలకు విద్యార్థినిల నుండి విశేష స్పందన లభించింది. బొబ్బిలి పోలీస్ స్టేషన్లో పిల్లలందరికీ ఓపెన్ హౌస్ నిర్వహించారు. బాల బాలికలంతా నైతిక విలువలతో కూడిన విద్య తో మంచి ఉద్యోగాలు సాధించి సమాజానికి కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

పింఛన్ల పంపిణీపై ఎంపిడిఓ పరిశీలన

విశాలాంధ్ర-రాజాం : రాజాం మండలంలో సామాజిక పింఛన్ల పంపిణీని ఎంపిడిఓ వావిలపల్లి శ్రీనివాసరావు పరిశీలించారు. పలు గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి, పంపిణీని స్వయంగా పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు.

కోరికలు తీర్చే కల్పవల్లి శ్రీకనకమహాలక్ష్మి తల్లి జాతర నేటి నుండి ప్రారంభం

27వ జాతర ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఉత్తరాంధ్ర ఇవ్వేల్పుగా కోరికలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధిగాంచిన చీపురుపల్లిలో వెలసిన శ్రీ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి 27వ జాతర ఉత్సవాల నిర్వహణకు ఘనంగా ఏర్పాటు జరుగుతున్నాయి. మార్చి నెల రెండు మూడు నాలుగు తేదీలలో జరగనున్న జాతర మహోత్సవాలకు మూడు రోజులు పాటు జరగనున్నాయి. సుమారు 6 లక్షల మంది భక్తులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు అధికారులు అంచనా వేస్తున్నారు. పూర్వీకుల కథనం మేరకు విజయనగరం గజపతిరాజుల పాలన కాలంలో గజపతిరాజు వంశీయులు చీపురుపల్లి ప్రాంతంలో రాజసంచారం చేసే సమయంలో చీపురుపల్లి పట్టణ మధ్య ప్రాంతం కోట దుర్గ గుడి ప్రాంతంలో రాజవంశీయులు నిద్రిస్తున్న సమయంలో అమ్మవారి దర్శనం ఇచ్చినట్లు పూర్వీకుల కథనం. ఆ దర్శణ సమయంలో చీపురుపల్లి నుండి లావేరు వెళ్లే రోడ్డు శివారులో తాను దర్శనం ఇవ్ఉన్నట్లు అమ్మవారు రాజుకు కలలోకి కనిపించి చెప్పారని, అదేవిధంగా స్థానికంగా ఓ మహిళకు కూడా అమ్మవారు కలలో కనిపించారని, పూర్వీకుల కథనం. ఈ నేపథ్యంలో ప్రస్తుతం గుడి ఉన్న ప్రాంతంలో తవ్వకాలు జరపగా అమ్మవారి ప్రతిరూపం బయటపడడంతో అప్పటినుండి అక్కడ అమ్మవారిని పూజిస్తూ చీపురుపల్లి గ్రామ దేవతగా కొలుస్తున్నట్లు పూర్వీకులు కథలుగా చెప్పుకుంటున్నారు. నాటినుండి ఆ ఆలయ మార్గంలో ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ అమ్మవారి పూజలు జరుపుతూ ఉండేవారు. భక్తులు కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా నాటి నుండి ప్రసిద్ధిగాంచిన కనకమహాలక్ష్మి అమ్మవారిని నేటికీ విజయనగరం విశాఖపట్నం శ్రీకాకుళం జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు దర్శించుకుంటూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ప్రత్యేకించి నూతన మోటార్ వాహనాలు కొనుగోలు చేసిన వారు అమ్మవారి ఆలయం వద్ద తొలి పూజలు నిర్వహించిన తర్వాతే వారి వ్యాపారాలను కొనసాగిస్తూ నమ్మకంగా అమ్మవారిని



కొలుచుకుంటారు. దేవాదాయ శాఖ పరిధిలో అమ్మవారి జాతర ఉత్సవాలను మూడు రోజులు పాటు ఘనంగా నిర్వహించడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పాలకవర్గం ప్రతినిధులు ఉత్సవ నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నారు. చీపురుపల్లి పట్టణ ప్రధాన రహదారితోపాటు అమ్మవారి జాతర నిర్వహించే లావేరు రోడ్డు ప్రాంతంలో విద్యుత్ దీపాలంకరణ లు భారీ ఆర్చిలా నిర్మాణం జరుపుతున్నారు. జాతర ఉత్సవాల నిర్వహణలో భాగంగా మార్చి రెండిన అమ్మవారికి సాంప్రదాయ ప్రకారం నేత్రోత్సవం, పాలధార ఉత్సవంతోపాటు అమ్మవారి ఘటాలు ప్రభలతో నృత్య గీతా వాయిద్యాలు,మంగళ దునులతో భారీ ఊరేగింపుగా శోభాయాత్రను నిర్వహించనున్నారు. జాతర రెండవ రోజైన మూడవ తేదీ నాడు ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. చివరి రోజైనా మార్చి 4వ తేదీన ఘటోత్సవములతో భారీ ఊరేగింపు శోభయాత్ర తో పాటు మూడు రోజులపాటు భక్తుల కనువిందు కొరకు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. జాతర చివరి రోజున తగిన జాగ్రత్తలు తీసుకొని భారీ బాణాసంచా సామాగ్రిని ప్రదర్శించనున్నారు.

హుదూద్ ఇళ్లకు సదుపాయాలు కల్పిస్తాం

నగర పాలక కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం : నగరంలోని లంకాపట్నం ప్రాంతంలో ఉన్న హుద్ హుద్ ఇళ్ళ సముదాయానికి అన్ని వసతులు కల్పించే విధంగా త్వరలో చర్యలు చేపడతామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. శనివారం హుద్ హుద్ ఇళ్ల సముదాయ ప్రాంతంలో పర్యటించిన ఆయన స్థానికంగా నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. అయితే అక్కడ ముఖ్యంగా విద్యుత్ సౌకర్యం, వీధి దీపాలు, తాగునీటి సౌకర్యం వంటి కనీస మౌలిక సదుపాయాలు లేవని స్థానికంగా నివాసముంటున్న వారు కమిషనర్ వద్ద ఏకరువు పెట్టారు. దీనికి స్పందించిన ఆయన తక్షణమే అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. చుట్టుపక్కల ప్రాంతాలు చెత్తాచెదారాలు, మొక్కలతో అధ్వానంగా ఉందని దీనిని వెంటనే పునరుద్ధరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టి, పరిశుభ్రపరచాలని ఉద్యాన శాఖ అధికారి ఉమా భరణికి చెప్పారు. వారానికి రెండుసార్లు వాటర్ ట్యాంకు ద్వారా నీళ్లు వస్తున్నాయని స్థానికులు చెప్పగా ఇకనుండి రోజు విడిచి రోజు వాటర్ ట్యాంకులు పంపిస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ లంకాపట్నం ప్రాంతంలో ఉన్న హుద్ హుద్ ఇళ్ళ సముదాయాల వద్ద నివాసం ఉంటున్న ప్రజల సౌకర్యార్థం అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యంగా విద్యుత్ సౌకర్యం కల్పించడంతోపాటు

వీధి దీపాలు, కొళాయి కనెక్షన్లు ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. అలాగే అనధికారికంగా హుద్ హుద్ ఇళ్లల్లో నివాసముంటున్న వారిని తరలించి వేస్తామని స్పష్టం చేశారు. లబ్దిదారులకు నివాసయోగ్యమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ పర్యటనలో డిఈ శ్రీనివాసరావు, ఏఈ సూరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్ధి, సాధికారత, సమానత్వం కోసం కృషి చేద్దాం : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈనెల 8న జరగనున్న 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం'లో భాగంగా మార్చి 1నుండి 7వరకు మహిళా సాధికారిత వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పోలీసు పరేడ్ గ్రౌండులో మార్చి 1న నిర్వహించిన 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవంనుపురస్కరించుకొని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాలతో జిల్లాలో మహిళా సాధికారత వారోత్సవాలను మార్చి 1 నుండి 7 వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా మహిళల భద్రత, రక్షణ, సమానత్వం, అభివృద్ధి, సాధికతకు కృషి చెయ్యాలన్న సంకల్పంతో జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించిన 'ఓపెన్ హౌస్' కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా మార్చి 1న ఓపెన్ హౌస్, మార్చి 2న మహిళల స్వీయరక్షణ, ఆనందంగా

జీవించేందుకు అవలంభించాల్సిన విధానాలను, మార్చి 3న వ్యాస రచన పోటీలను, మార్చి 4న వక్తృత్వ పోటీలను, మార్చి 5న చిత్ర లేఖనం పోటీలు, మార్చి 6న జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లు, ఎస్పీ కార్యాలయాన్ని విద్యార్థినులు సందర్శించే విధంగాను, మార్చి 7న ప్యానల్ డిస్కషన్స్, మహిళల గౌరవాన్ని పెంపొందించే సినిమా ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున (మార్చి 8న) జిల్లా కేంద్రంలో మహిళా, శిశు సంక్షేమశాఖ, ఇతర శాఖల సహకారంతో పెద్ద ర్యాలీని నిర్వహించి, వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, మహిళా పిఎస్ సిఐ ఈ.నర్సింహమూర్తి, 1వ పట్టణ సిఐ ఎస్.శ్రీనివాస్, 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు, ఆర్ఐలు ఎన్. గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.శ్రీనివాసరావు, ఎఆర్, సివిల్ పోలీసు అధికారులు, సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చెట్లు నరికివేతపై తహశీల్దార్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : వాల్టా చట్టాన్ని సక్రమంగా అమలుచేయాలని, అక్రమంగా చెట్లు నరికిన దోషులను కఠినంగా శిక్షించాలని పర్యావరణవేత్త, న్యాయవాది బొబ్బిలి రామకృష్ణ తహశీల్దార్ కు శనివారం ఫిర్యాదు చేయరు. వాల్టా చట్టము పై అవగాహన కలిగించి, చెట్లను అనుమతులు లేకుండా నరికితే శిక్షార్హులవుతారని వివరించినా గుత్తేదారుడుగా చెప్పుకున్న మహేష్ తన యిష్టానుసారం రావి చెరువు వాగులోని మూడు చింత చెట్లను నరికి వేసారని, చట్టాన్ని నిర్లక్ష్యం చేయడము తగదని బాధ్యులపై అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నా పట్టించుకోలేదని తహశీల్దార్ కు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దేవాలయాలకు దూరంగా ఉన్న మరోచోట మూడు చింత చెట్లను పదవ వార్డు సభ్యుడు గా చెప్పుకున్న వై.వెంకట రావు, రమణ అనే శ్రామికుని చేత నరికించి వేసారు. వెంకటరావుని ఎవరు నరకమని చెప్పారని అడుగగా అయ్యప్ప, శివకుమార్ నరకమని చెబితే వారిని వివరణ కోరగా ధర్మాదాయ శాఖ వారు తహశీల్దార్ అనుమతితోనే చెట్లు తీయమని

లేఖలో పేర్కొన్నారని, సంబంధిత లేఖ ధర్మాదాయ శాఖ కార్యాలయంలోనే ఉందని అన్నారు. తహశీల్దార్ వారి అనుమతి లేకుండానే చెట్లను నరికి వేసారని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఎవరికి నచ్చిన విధంగా వారు నిర్లక్ష్యంగా చెట్లను నరికి వేయడం వలన పర్యావరణానికి తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ, వాల్టా చట్టాన్ని సక్రమంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలని, దోషులను విచారించి కఠినంగా శిక్షించాలని కోరారు. కలపను స్వాధీనము చేసుకుంటామని, వివాదాస్పద స్థలం పంచాయితీ పరిధిలోనిదా లేదా దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలో ఉన్నదా విచారించి, దోషులను నిర్ధారిస్తామని ఉప తాహిశీల్దార్ కె. భరత్ కుమార్ అన్నారు.

ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ నందయువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆతవ రమేష్ ఎన్నిక

విశాలాంధ్ర-కొత్తవలస : ఆంధ్రప్రదేశ్ నాయిబ్రాహ్మణ నందయువసేన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కొత్తవలస మండలానికి చెందిన ఆతవ రమేష్‌ను ఎన్నుకున్నట్లు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఇంటూరి బాబ్జినంద ప్రకటించారు. శనివారం చిలకలూరిపేటలో నిర్వహించిన రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలో భాగంగా జరిగిన ఎన్నికల్లో రమేష్ ను మెజారిటీ సంఘ సభ్యులు ఎన్నుకున్నారని పేర్కొన్నారు. విజయనగరం జిల్లా అధ్యక్షుడిగా ఇంతవరకూ సేవలందించిన ఆతవ రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంపిక కావడంపట్ల జిల్లాలోని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా రమేష్ మీడియాతో మాట్లాడుతూ తనను నమ్మి ఇంతటి భాధ్యత అప్పగించిన ఆంధ్రప్రదేశ్ నాయిబ్రాహ్మణ నందయువసేన వ్యవస్థాపక అధ్యక్షులు ఇంటూరి బాబ్జినందకు, నందయువసేన కుటుంభ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసారు.

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్

రాష్ట్ర కొప్పలవెలమ కార్పోరేషన్ డైరక్టర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి

విశాలాంధ్ర-జామి : ప్రస్తుతం రాష్ట్రానికి రెండుకళ్ళుగా ఉన్న అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రబడ్జెట్‌ను కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని రాష్ట్ర కొప్పలవెలమ కార్పోరేషన్ డైరక్టర్ మాకిరెడ్డి శ్రీలక్ష్మి అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆమె స్థానిక మీడియాతో మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో రాష్ట్రం పూర్తిగా విధ్వంసకరంగా మారిందన్నారు. ఎంతో అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరాష్ట్రాన్ని అభివృద్ధి భాటలో నడిపేలా ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఎంతో ఇబ్బందికర పరిస్థితిలోనూ ప్రజలకు మంచి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం

మేధావులను సైతం ఆశ్చర్యపరుస్తోందన్నారు. అన్ని రంగాలకు నిధులు కేటాయించడంతోపాటు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలుచేసే దిశగా ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. వ్యవసాయ అనుభంద రంగాలకు సైతం భారీగా కేటాయింపులు జరగడం ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి బడ్జెట్ కేవలం కూటమి ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమవుతుందన్నారు.

రానున్న కాలంలో చంద్రబాబు పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఎంతో నమ్మకంతో ఉన్నారన్నారు.

సత్య కళాశాల విద్యార్థి పల్లవికి వెయిట్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ & పీజీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువు తున్న విద్యార్థి ఎస్. పల్లవి ఇటీవల హిమాచల్ ప్రదేశ్ ధర్మశాల సెంట్రల్ యూనివర్సిటీ లో జరిగిన అంతర్ యూనివర్సిటీ గేమ్స్ మరియు స్పోర్ట్స్ వెయిట్ లిఫ్టింగ్ లో 71 కేజీల విభాగంలో క్లీన్, జర్క్ 110 కేజీలు, స్నాచ్ 90 కేజీలు మొత్తం 200 కేజీలు వెయిట్ ఎత్తి జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా కళాశాల లో ఏర్పాటు చేసిన అభినందన సభ లో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి పల్లవిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. నిరంతర సాధన ఏ లక్ష్యం సాధించడానికి అయిన అవసరం అని, అలా వున్నప్పుడు విద్యార్థులను ఎంతైనా మేము సహాయ సహకారాలు వారి ఉన్నతి కి అందించ గలమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, కోచ్ చల్ల రాము, ఎన్ సి సి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి, లెఫ్టినెంట్ ఎం. ఉదయ్ కిరణ్, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి సూరపు నాయుడు, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎస్ హెచ్ హెచ్ ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

తొలిరోజు పరీక్షకు 851మంది హాజరు

విశాలాంధ్ర-కొత్తవలస : రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నుంచి ప్రారంభమైన ఇంటర్ పరీక్షల నేపద్యంలో కొత్తవలస మండలంలో ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లను పగడ్బందీగా నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో కొత్తవలస మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, భారత్ జూనియర్ కళాశాల, వాగ్దేవి జూనియర్ కళాశాల, ప్రగతి జూనియర్ కళాశాల ఈ 4పరీక్ష కేంద్రాల్లో శనివారం నిర్వహించిన తెలుగు, సాంస్క్రిట్, హిందీ పరీక్షలకు మొత్తం 887మంది విద్యార్థుల ఎంపికకు గానూ 36మంది విద్యార్థులు గైర్హాజర్ కాగా 851మంది విద్యార్థులు పరిక్షకు హాజరైనట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది. కొత్తవలస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 231మందికి గానూ 10మంది గైర్హాజర్ కాగా, భారత్ జూనియర్ కళాశాలలో 214మందికిగానూ 9మంది, ప్రగతి కళాశాలలో 219మందికి గానూ 9మంది, వాగ్దేవి కళాశాలలో 223మందికి గానూ 8మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు తెలిపారు. ఆయా కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా వసతులను, వైద్య, త్రాగునీటి సదుపాయాలను పరీక్షా కేంద్రాల ఛీఫ్ సూపరింటిండెంట్లు పర్యవేక్షించారు.

పండగ వాతావరణంలా పల్లే పండుగ

ఉపాధి హామీ నిధులు రూ.12 లక్షలతో సిసి రోడ్లు నిర్మాణం

హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రమైన వేపాడలో పండగ వాతావరణంలా పల్లే పండుగ ఊపందుకుంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఉపాధి హామీ నిధులు రూ. 12లక్షల నిధులతో గ్రామానికి చెందిన మంచినీటి పథకం పంపు సేట్ నుండి రౌతు బాబురావు కల్లం వరకు గల సుమారు 300 మీటర్లు పొడవు గల సిసి రోడ్డు నిర్మాణం చేపట్టారు.ఈ పనులను గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు నిరుజోగి దాలినాయుడు మాస్టారు, భాజంకి లక్ష్మణరావు, సబ్బవరపు సూరిదేముడు, ఆదపరెడ్డి అప్పారావు,సేనాపతి దేముళ్ళు, తదితరుల ఆధ్వర్యంలో ఈ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టగా ఈ మేరకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : స్కూల్ బస్సు ఢీకొన్న సంఘటనలో పట్టణ శివారు సీతంపేట గ్రామంకీ చెందిన, సరితి నాగభూషణం (58) అనే వ్యక్తి మృతి చెందాడని సి. ఐ నారాయణమూర్తి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.పట్టణంలోని విశాఖ అరకు రహదారిలో రైతు బజార్ వద్ద ఎస్ కోట పంచాయతీ సీతమ్మ పేటకు చెందిన సరితి నాగభూషణం అను వ్యక్తి శనివారం ఉదయం ఎస్. కోట రైతు బజార్ నుండి నడుచుకుని వెళుతుండగా సర్వేపల్లి స్కూల్ బస్సు యొక్క డ్రైవర్ స్పీదు గా, నిర్లక్ష్యంగా, అజాగ్రత గా, హారన్ కొట్టకుండా, బస్సు నడిపి నాగభూషణం అను వ్యక్తిని బలంగా ఢీకొట్టడంతో ఆ వ్యక్తికి కనపడని దెబ్బలు తగలడం తో వెంటనే స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తారలించగా నాగభూషణం చికిత్స పొందుతూ మరణించాడు అని అతని బార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

పోలీస్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సాయిబాబానాయుడు

విశాలాంధ్ర-రాజాం : తూర్పు కాపు వర్కింగ్ ప్రెసిడెంట్ నూతనంగా ఎన్నికైన. సందర్భంలో అధికారులు ను కాలుస్తూ అందులో భాగంగా ఈరోజు పోలీస్ కమిషనర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి, తూర్పు కాపు సమస్యలను పరిష్కరించేలా సహకారం అందించాలని. పోలీస్ కమీషనర్ ను. కోరిన మక్కా సాయిబాబునాయుడు.

దోపిడీని అరికట్టాలి

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : నూతనంగా తీసుకు వచ్చిన ప్రైవేటు ఫిట్నెస్ కేంద్రాన్ని ఎత్తివేయాలని కోరుతూ ఆటో జాతకులు నగరంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. మధ్యవర్తులు ప్రమేయం లేకుండా నియంత్రించడం కోసమని, అచ్చుతాపురంలో ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టిన ఫిట్నెస్ కేంద్రంలోని గతంలో కంటే ఇప్పుడే అవినీతి పెరిగిందని నినదించారు. ప్రైవేటు ఎఫ్ సీ (ఫిటునెస్) కేంద్రాన్ని ఎత్తివేయాలని ఎఐఎఫ్ టియూ న్యూ అనుబంధం ఆటో యూనియన్ మార్చి 10న తలపెట్టిన ఛలో అచ్యుతాపురం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శ్రీ విజయదుర్గ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, ఆటో చోదకులు శనివారం ర్యాలీ నిర్వహించారు. ప్రకాశం పంతులు పార్క్ నుంచి గంటస్తంభం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సంఘ ప్రధాన కార్యదర్శి రెడ్డి నారాయణరావు మాట్లాడుతూ అవినీతి నిర్మూలన పేరుతో ప్రైవేటు ఫిటునెస్ కేంద్రాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందని, కానీ, గతంలో కంటే ఇప్పుడే అధికంగా వసూలు చేస్తున్నారని, వాస్తవానికి ప్రభుత్వానికి చలానా రూపంలో చెల్లించేది రూ.860 మాత్రమేనని, కానీ, రూ.3,300 వసూలు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేని చాలా మంది యువకులు ఆటోలను ఉపాధి మార్గంగా ఎంచుకొని జీవిస్తున్నారని, వారి శ్రమని దోచుకోవడం బాధాకరమని అన్నారు. మార్చి 10న తలపెట్టిన ర్యాలీ ఆటో చోదకులు జయప్రదం చేసి, ఆటో కార్మికుల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యక్షులు నీలావు అప్పలరాజు రెడ్డి, చెన్నా ధర్మ, టి. శ్రీధర్, రాంబాబు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులకు తృతీయ స్థానం

పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు

విశాలాంధ్ర-వేపాద : మండలంలోని బక్కునాయుడు పేట ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్విజ్ పోటీలో తృతీయ స్థానం లభించిందని పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు.ఈ మేరకు ఆదర్శ పాఠశాలలో ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించి తదుపరి మండల స్థాయిలో సైన్స్ దినోత్సవ సందర్భంగా జరిగిన క్విజ్,సెమినార్ పోటీలలో ఎంపికైన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొన్నారని, శనివారం విజయనగరం జిల్లా మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో క్విజ్ టాలెంట్ టెస్టో ఆదర్శ పాఠశాలకు చెందిన చైతన్య,కావ్యశ్రీ లు తృతీయ స్థానంలో నిలిచారు. గెలుపొందిన విద్యార్థినీలకు జిల్లా విద్యాశాఖధికారి మాణిక్యం నాయుడు చేతులు మీదుగా బహుమతి ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. కాగా బహుమతి పొందిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

నాన్ ఎంఎస్ ఎం ఈ సర్వేను పూర్తి చేయండి

నగర పాలక కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర -విజయనగరం : ప్రభుత్వ ప్రధాంశమైన నాన్ ఎం ఎస్ ఎం ఈ సర్వేలను ఆదివారం కల్లా పూర్తి చేయాలని అడ్మిన్, ఎడ్యుకేషన్ కార్యదర్శులకు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు శనివారం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలతోపాటు నాన్ ఎం ఎస్ ఎం ఈ సర్వే ను కూడా పూర్తి చేసి, నివేదికలు అందజేయాలని చెప్పారు.

డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో ఒక్కొక్కరు రూ.10వేలు చొప్పున జరిమానా

జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మద్యం సేవించి వాహనాలు నడిపి, పట్టుబడితే.. నేరాన్ని న్యాయ స్థానాలు తీవ్రమైన పరిగణించి, ఇటీవల కాలంలో వాహనదారులు ఒక్కొక్కరికి రూ.10వేలు జరిమానా విధిస్తున్నారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో విజయనగరం ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు ఫిబ్రవరి 28న మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, మద్యం సేవించి, వాహనాలు నడిపిన వారిపై 16 కేసులు నమోదు చేసారన్నారు. వీరిని విజయనగరం అడిషనల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వద్ద హాజరుపర్చగా, ఎ.జె.ఎఫ్.సి.ఎం. మెజిస్ట్రేట్ బి.రమ్య ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం రూ. 1.60 లక్షలను జరిమానగా విధించారని తెలిపారు.మద్యం మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలకు గురవ్వడం లేదా ఇతర వాహనాలను ఢీకొట్టి ప్రమాదాలకు కారకులవుతున్నారన్నారు. ఈ తరహా వాహనదారులను కట్టడి చేసేందుకు, ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతీ రోజూ నిర్వహిస్తున్న విజిబుల్ పోలీసింగులో భాగంగా ప్రత్యేకంగా డ్రంకన్ డ్రైవ్ చేపట్టి, డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతూ, మద్యం సేవించి, వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

గాలి కుంటి నివారణతో పాడి పరిశ్రమ అభివృద్ధి

పశుసంవర్ధక సహాయ సంచాలకురాలు ఆర్.శారద

విశాలాంధ్ర-చీపురుపల్లి : పశువులకు గణనీయంగా సోకుతున్న గాలి కుంటి వ్యాధిని నివారించడం ద్వారా పాడి పరిశ్రమ రైతులు మరింత లాభాలను పొందగలరని చీపురుపల్లి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకురాలు ఆర్ శారద అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి మండలం అలజంగి రావివలస ఆర్డివలస గ్రామాలలో గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలను పశువులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు నెలల వయసు దాటిన దూడలు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. గాలి కుంటి వ్యాధి సోకితే పశువులను పాలు దిగుబడి గణనీయంగా తగ్గుముఖం పడుతుందని రైతులకు వివరించారు. అంతేకాకుండా పశువులలో చూడి నిలబడకపోవడం వంటి అనార్థాలు కూడా జరుగుతాయన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన గాలి కుంటి నివారణ వ్యాధి టీకాలను గ్రామాల వారీగా పశువులకు అందజేయుటకు తాము సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా ఆమె వివరించారు. శనివారం నాడు సుమారు మూడు గ్రామాలలో 400 పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు

పూజలో పాల్గొన్న 108మంది దంపతులు... అమ్మవారి పంచలోహ నాణేలు పంపిణీ

విశాలాంధ్ర-కొత్తవలస : మండలంలోని రామలింగాపురం(దేవాడ -మునిరాం మధ్యలో) వద్ద స్వయంభువుగా వెలసి...శ్రీ ఉత్తరాంధ్ర కనకదుర్గమ్మగా ప్రసిద్ధి చెందిన (శ్రీ తోటలోదుర్గమ్మ) అమ్మవారి నూతన ఆలయ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా ఆలయ వ్యవస్థాపకులు, గురు భవాని ఏడువాక వెంకటరమణ ఆధ్వర్యంలో శనివారం 108మంది దంపతులచే కుంకుమార్చనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పూజలో పాల్గొన్న 108మంది దంపతులకు ఆలయ కమిటీ నిర్వాహకులు పూజా సామాగ్రీతో పాటూ అమ్మవారి పంచలోహ నాణేలను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుభవాని వెంకటరమణ మాట్లాడుతూ అమ్మవారి నూతన ఆలయ ప్రతిష్టలో భాగంగా ప్రత్యేక పూజలు, హెూమాలు, విశేష కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఆదివారం ఉదయం 7గంటల 26నిమిషాలకు శ్రీదుర్గా దేవి, శ్రీ విఘ్నేశ్వర స్వామి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివార్ల విగ్రహ, ఆలయ శిఖర ప్రతిష్ట, మధ్యాహ్నం భారీ అన్నసమారాధన వంటి కార్యక్రమాలు చేపట్టిందుకుగానూ ఏర్పాట్లు పూర్తయ్యాయని చెప్పారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

జాతర సందర్భంగా వాహనాల మార్గాలు మళ్లింపు

విశాలాంధ్ర-చీపురుపల్లి : నేటి నుండి మూడు రోజులపాటు జరిగే శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారు, జాతర మహోత్సవ సందర్భంగా వాహనదారులు కింద తెలిపిన విధముగా మళ్లించడం అయినదని చీపురుపల్లి ఎస్సై ఎల్ దామోదర తెలిపారు. క్రింది తెలిపిన విధముగా ప్రయాణికులు భక్తులు ప్రజలు గమనించి తమ ప్రయాణాలు సాగించాలని ఎస్సై తెలిపారు. చీపురుపల్లి నుండి లావేరు వైపు వెళ్లే వారు వయా రావివలస జంక్షన్ నుండి తోటపల్లి కాలువ మీదగా నాగంపేట మీదుగా లావేరు వైపు మళ్ళింపు, చీపురుపల్లి వైపు నుండి జాతరలోకి వాహనంతో వచ్చే భక్తులకు పార్కింగ్ స్థలాలు ఫోర్ వీలర్స్ బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ టు వీలర్స్ పాత కోర్ట్, తంగుడు రామకృష్ణ సైట్, సబ్ జైల్ పక్కన ఉన్న పార్కింగ్ స్థలాన్ని ఉపయోగించాలన్నారు. చీపురుపల్లి నుండి రాజాం వైపు వెళ్లే ప్రయాణికులకు చీపురుపల్లి రైల్వే స్టేషన్ వద్ద బస్సులు, ప్రైవేట్ వాహనాలు నిలుపుదల చేయాలన్నారు. చీపురుపల్లి నుండి విజయనగరం వైపే వెళ్లే వాళ్లకు చీపురుపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి బస్సులు అందుబాటులో ఉంటాయన్నారు. శ్రీకాకుళం నుండి వచ్చే ఆర్టీసీ బస్సులు పుర్రేయవలస జంక్షన్ వద్ద అందుబాటులో ఉంటాయన్నారు. లావేరు వైపు నుండి చీపురుపల్లి వైపు వెళ్ళాలి అనుకొనే వాహనదారులు పుర్రేయ వలస, చుక్క వలస, కాపు సంభం మీదుగా దారి మళ్ళించడం జరిగిందన్నారు. లావేరు వైపు నుండి ఫోర్ వీలర్స్ టూవీలర్స్ మీద వచ్చే భక్తులకు పర్రేయవలస దగ్గర పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామన్నారు. జాతర జరిగే మూడు రోజులు ఎటువంటి భారీ వాహనం చీపురుపల్లి వైపు రాకపోకలకు అనుమతి లేదని ఎస్ఐ దామోదర్ తెలిపారు.

పంట సంజీవిని (ఫారం పాండ్స్)తో ప్రయోజనాలెన్నో...

కొత్తవలస ఏపీఓ జనార్ధనరావు

విశాలాంధ్ర -కొత్తవలస : ఉపాదిహామీ పథకం ద్వారా ప్రభుత్వం చేపడుతున్న వంటసంజీవిని(ఫారం పాండ్స్)తో రైతులకు ప్రయోజనాలెన్నో చేకూరుతాయని కొత్తవలస ఏపీఓ యాళ్ల జనార్ధనరావు తెలిపారు. కొత్తవలస మండలంలో పలు గ్రామాల్లో ముమ్మరంగా జరుగుతున్న ఉపాధి పనులను శనివారం ఆయన క్షేత్రస్తాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కొత్తవలస మండలంలోని 25పంచాయితీ గ్రామాల్లో గతనెల 1నుంచీ ప్రారంభమైన ఉపాధి హామీ పనులు ప్రస్తుతం ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు. మండలంలో సుమారు 3,250 మంది వేతనదారులు పనులకు హాజరౌతున్నారని వివరించారు. అలాగే పంటసంజీవిని(ఫారం పాండ్స్) పై రైతుల్లో చైతన్యం కల్పిస్తున్నామన్నారు. మార్చి 31నాటికి మండలంలో 250 (ప్రతీ పంచాయితీలోనూ 10వరకూ) ఫారం పాండ్స్ ఏర్పాటుచేసేవిధంగా ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిందని ఆ దిశగా ప్రతీ రైతు అవగాహనతో ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. ఈ పంటసంజీవిని(ఫారం పాండ్స్) వలన కలిగే ప్రయోజనాలను ఏపిఓ వివరించారు. భూగర్భ జలాల పెరుగుదల, మట్టిలో తేమ శాతం పెంపొంచడం, వ్యవసాయంలో రైతులకు మరెన్నో ప్రయోజనాలు చేకూరుతాయని అన్నారు.

కొత్త పోలమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-బొబ్బిలి : కొత్త పోలమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు ఆకాంక్షించారు. శనివారం మండలం కొండదేవపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ కొత్త పోలమ్మ తల్లి ఆలయ ప్రతిష్ట మహోత్సవం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే శంబంగి హాజరయ్యారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే శంబంగి కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన కొత్త పోలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పండితులు వేదమంత్రాలతో ఆయనకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి వైసీపీ నాయకులు హాజరయ్యారు.

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎం.ఈ.ఓ సందర్శన

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సోంపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి పి.బాల భాస్కర రావు,శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా పాటశాల పరిసరాలు తరగతి గదులు టాయిలెట్స్, వంటగది, డ్రింకింగ్ వాటర్ సిస్టమ్,కిచెన్ గార్డెన్ మొదలగునవి పరిశీలించారు. అంతరం విద్యార్థులతో తెలుగు అభినయ గేయాలు, పదాలు చదివించడం, గణితంలో అంకెలు,సంఖ్యలు, 2వరుసల కూడికలు, తీసివేతలు, 1వరుస గుణకారాలు చేయించడం, ఎఫ్.ఏ 4పరీక్షకు విద్యార్థులను సంసిద్ధులను చేయాలని, పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న రాగిజావ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

గోసంరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో నూతన గోశాలను ప్రముఖ వైద్యులు మాటూరు సతీష్ ప్రారంభించారు. శనివారం కొత్త అగ్రహారంలో నూతనంగా నిర్మితమైన గోశాల ప్రారంభించిన వైద్యులు సతీష్ మాట్లాడుతూ గోవులు సంరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా గోశాలకు 25గోవులను దత్తత తీసుకున్నారు. వైద్యులు సతీష్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కార్యక్రమం నిర్వహించారు. గోవులకు ఎంతోమేలు చేసే 15 గరకు స్థంబాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షులు మడిపల్లి వెంకటాచలం, కార్యదర్శి పెంటపాటి కామరాజు, శివ్వా నాని, గోకవరపు ఉదయ్, వీరభద్రరావు, సతీష్, కన్యకా పరమేశ్వరి దేవస్థానం పాలకమండలి సభ్యులు కుమ్మరిగుంట శ్రీనివాసరావు, పెంటపాటి ముత్యాలు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలో కామాక్షి నగర్ వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా శనివారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ఠ అతిథిగా జిల్లా ఉప విద్యాశాఖాధికారి కె.వెంకటరమణ విచ్చేసి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన వైజ్ఞానిక నమూనా లను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహిస్తున్న శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షకులు వి శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యార్థి, విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలని, సర్ సి.వి. రామన్ ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ నమూనాలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని జ్యోతి, పాఠశాల కోఆర్డినేటర్ యన్ వెంకటరమణ పాఠశాల డీన్స్, ఉపాధ్యాయులు ఉత్తమ నమూనాలను తయారు చేసిన ప్రతి విద్యార్థిని అభినందించారు.

ఘనంగా 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల సాంస్కృతిక కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.పి.ఏ.రాజు తెలియజేశారు. ఈకార్యక్రమంలో భాగంగా 10వ తరగతి విద్యార్థులకు దిగువ తరగతి విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఉదయం11 గంటలకు వార్షిక నివేదిక సమర్పిస్తూ పాఠశాల సంవత్సరం పాటు నిర్వహించిన ప్రగతిని వీడియోలలో ప్రదర్శించారు. మధ్యాహ్న అన్ని తరగతుల విద్యార్థులు సాం ప్రదాయ బద్ధమైన నృత్యాలతో కనువిందు చేశారు.సంవత్సర ఆఖరి పరీక్షలలో ప్రతిభ కనబరచిన ఇద్దరు విద్యార్థులు ఏర్నమ్మ,శిరీష,లకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సీనియర్ విద్యార్థుల సౌజన్యంతో విద్యార్థులందరికీ శుభతిథి భోజన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అనంతరం వందన సమర్పణతో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ముగించారు.

కూటమి అభివృద్ధి వైకాపాకు కానరావడం లేదా..?

ఎమ్మెల్యే కళా వెంకట్రావు సూటి ప్రశ్న

విశాలాంధ్ర-చీపురుపల్లి : ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అసెంబ్లీలో ప్రసంగిస్తున్న తీరు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందని చీపురుపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు అన్నారు. శనివారం చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గడిచిన ఎన్నికలలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏదైతే హామీలను ఇచ్చిందో ఆ సూపర్ సిక్స్ పథకాలను దశలవారీగా ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నప్పటికీ వైకాపా నాయకులకు కానరావడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పెన్షన్ల పెంపుదల, ఉచిత గ్యాస్ సిలిండర్లు, భూ సవరణ చట్టం రద్దు, త్వరలో అమలు చేయనున్న తల్లికి వందనం పథకాలు వంటివి ప్రతిపక్ష నాయకులకు కానరాకపోవడం శోచనీయమన్నారు. కూటమి ప్రభుత్వం అమలు జరుపుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక అసెంబ్లీలో వైఎస్ఆర్సిపి నాయకులు సిగ్గుమాలిన ప్రసంగాలు చేస్తున్నారని కళా వెంకట్రావు అన్నారు. సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్య ఉద్దేశంగా దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలన్న చంద్రబాబు నాయుడు ఆలోచన విధానానికి అనుకూలంగా ప్రభుత్వ బడ్జెట్ ని కూడా కేటాయించడం జరిగిందన్నారు. రైతు సంక్షేమం కోసం 37 వేల కోట్లను ప్రభుత్వ బడ్జెట్ కేటాయించడం రైతన్ననికి వరం వంటిది అన్నారు. ఆధునికరణ వ్యవసాయ అభివృద్ధి కొరకు 1250 కోట్లను ప్రభుత్వం కేటాయించి రైతుల అభివృద్ధికి పెద్ద పీట వేసింది అన్నారు. హార్టికల్చర్ ద్వారా డ్రిప్ ఇరిగేషన్ సాగులకు ప్రభుత్వం 5000 కోట్ల రూపాయలు కేటాయించడం హర్షిని ఏమన్నారు. ఆక్వా రంగాన్ని అభివృద్ధి చేయుట కొరకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది అన్నారు. ఐదేళ్ల పాలనలో వైసిపి నాయకులు రోడ్డుమీద కనీసం కూడా వేయని పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది అన్నారు. ప్రస్తుత బడ్జెట్లో రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది వేల కోట్లను ఆర్అండ్బికి కేటాయించి రోడ్ల అభివృద్ధికి కృషి చేసింది అన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టు అన్నింటినీ హామీ చేయుటకు ప్రభుత్వం కృషి జరుపుతుందన్నారు. మహారాష్ట్ర గుజరాత్ తరహా లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రైతు సంక్షేమం ద్వారా ముందుకు తీసుకెళ్లడానికి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం కృషి జరుపుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు 37 వేల కోట్లను కేటాయించిన చంద్రబాబునాయుడు తో పాటు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా కళా వెంకట్రావు కృతజ్ఞతలు తెలియజేశారు. చీపురుపల్లిలో జరగనున్న శ్రీ శ్రీ అమ్మవారి జాతర మహోత్సవాలను ఎ టువంటి అసౌకర్యాలు కలవకుండా మూడు రోజులు పాటు విజయవంతంగా పూర్తి చేయాలి అన్నారు. భక్తులంతా జాతరలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఈ సందర్భంగా కళా వెంకట్రావు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కే త్రిమూర్తుల రాజు, గవిడి నాగరాజు, ఆర్ కాము నాయుడు, దన్నాన రామచంద్రుడు, విసినగిరి శ్రీనివాసరావు, ముల్లు రమణ, పైలా బలరాం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల చిత్రకళ చాలా గొప్పది

మాన్సస్ చైర్మన్ పూసపాటి అశోక గజపతిరాజు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : గిరిజనుల చిత్రకళ చాలా గొప్పదని మాన్సస్ చైర్మన్ పూసపాటి అశోక్ గజపతిరాజు అన్నారు శనివారం సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, మాన్సస్ విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యం లో " ఆదిచిత్తర : నేషనల్ ట్రైబల్ పెయింటర్స్ కాన్క్లేవ్ పేరుతో రెండు రోజుల జాతీయ గిరిజన చిత్రకారుల సమ్మేళన కార్యక్రమం స్థానిక కోట లోపల గల రౌండ్ మహల్ లో జరిగినది. ఈ కార్యక్రమాన్ని మాన్సస్ చైర్మన్ పూసపాటి అశోక్ గజపతి రాజు, ఆచార్య శరత్ అనంత మూర్తి, కర్ణాటక రాష్ట్ర కువెంపు విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్, ఆచార్య తేజస్వి వెంకప్ప కట్టిమని, కేంద్రీయ గిరిజన విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్, ప్రముఖ గొండ్ చిత్రకారిణి, పద్మశ్రీ పురస్కార గ్రహీత దుర్గాభాయి వ్యయంలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీటీయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టీవి కట్టిమని మాట్లాడుతూ భారత దేశం కళలకు కాణాచి అని వివిధ రాష్ట్రాలలో ఆచార్య వ్యవహారాలు కట్టుబాట్లు, పద్దతులు, కళలు, వర్ణ చిత్రాలు విస్తరించి ఉంటాయిని, స్వదేశీ కళారూపాలను ప్రోత్సహించడానికి భారతదేశం అంతటా ఉన్న ప్రముఖ గిరిజన చిత్రకారులను ఈ కాన్క్లేవ్ ఒకచోట చేర్చిందని గిరిజన చిత్రాలను, కళలను గౌరవించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మాజీ మంత్రి, మాన్సాస్ చైర్మన్ పూసపాటి అశోక్ గజపతి రాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి భారతదేశపు సుసంపన్నమైన గిరిజన వారసత్వాన్ని పరిరక్షించడం , ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. వివిధ చిత్ర కారులతో మాట్లాడి వారి వర్ణ చిత్రాలు గీసే పద్దతులను పరికరాలను, వివిధ పదార్ధాలను గూర్చి ఆరా తీశారు. కర్నాటకలోని శివమొగ్గలో గల కువెంపు విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ శరత్ అనంతమూర్తి మాట్లాడుతూ భారతీయ విజ్ఞాన వ్యవస్థలో అంతర్భాగమైన గిరిజన కళ యొక్క ప్రాముఖ్యతను గౌరవించాలన్నారు. మధ్యప్రదేశ్కు చెందిన ప్రఖ్యాత గోండ్ కళాకారిణి పద్మశ్రీ దుర్గా బాయి వ్యామ్ గిరిజన కళాత్మకతపై తన అనుభవాలు మరియు అంతర్దృష్టులను పంచుకుంటూ ఈ కాన్క్లేవ్లో కీలక ఆకర్షణగా నిలిచారు. గోండ్, వార్లీ, పిథోర, కోలం, సోహ్రాయ్, ఖోవర్, కోయా, కురుంబా, తంగ్ఖుల్-నాగా, నాయకపోడు, సవర, సౌరా, మురియా, భిల్ మరియు మరిన్ని వంటి విభిన్న కళారూపాలకు ప్రాతినిధ్యం వహిస్తూ దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన చిత్రకారులు ఈ సదస్సులో పాల్గొన్నారు.కార్యక్రమంలో మాన్సాస్ కరస్పాండెంట్ డాక్టర్ కె.వి.ఎల్. రాజు, స్కూల్ ఆఫ్ మానేజ్మెంట్ డాక్టర్ బి ఎస్ ఎన్ రాజు, సీటీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి.శ్రీనివాసన్, ప్రొఫెసర్ శరత్చంద్రబాబు, డాక్టర్ జితేంద్రమోహన్ మిశ్రా, వివిధ పాఠశాలల డీన్లు, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

సీతం కళాశాలలో డాక్టర్ సూర్య చంద్రస్వామికి సత్కారం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజుల రేగ పరిధిలోగల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఏ జెడ్91 ఈ ఫ్లై ఆష్, జిర్కోనియం ఆక్సైడ్ పార్టికుల్స్తో సమ్మేళితమైన హైబ్రిడ్ మెటల్ మ్యాట్రిక్స్ కాంపోజిట్స్లో ధరణ లక్షణాలు సూక్ష్మనిర్మాణ విశ్లేషణఅనే అంశంపై పరిశోధన చేసి, కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన సూర్య చంద్రస్వామిను సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్య చంద్రస్వామి మాట్లాడుతూ, హైబ్రిడ్ మెటల్ మ్యాట్రిక్స్ కాంపోజిట్స్ పరిశ్రమలో విస్తృతంగా వినియోగించబడుతున్నాయిని, జిర్కోనియం ఆక్సైడ్ వంటి కణాలను రీన్ఫోర్స్మెంట్గా ఉపయోగించడం వల్ల మెటీరియల్స్ ధృఢత్వం, తక్కువ బరువు, ఎక్కువ వాడుక జీవితం కలిగి ఉంటాయన్నారు. ఈ పరిశోధన ఇంజనీరింగ్ తయారీ పరిశ్రమల అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. సీతం కళాశాల డైరెక్టర్ ఎం. శశిభూషణ్ రావు మాట్లాడుతూ, మెటల్ మ్యాట్రిక్స్ కాంపోజిట్స్ రంగంలో ఇలాంటి పరిశోధనలు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉంటాయిని ప్రశంసించారు. అలాగేఈ పరిశోధన ఫలితాలను ప్రతిష్ఠాత్మక జర్నల్స్లో ప్రచురించిన సూర్య ను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి.వి. రామమూర్తి మాట్లాడుతూ, ధరణ నిరోధక సమ్మేళిత పదార్థాలు పరిశ్రమలో విస్తృతంగా వినియోగంలోకి వస్తున్నాయి, అవి వాహన పరిశ్రమ, ఏరోస్పేస్ ఇతర హైటెక్ రంగాల్లో విపరీతంగా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి అని తెలిపారు. విద్యార్థులు ఇటువంటి పరిశోధన విషయాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో డిపార్ట్మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి సీ.హెచ్. వెంకట లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ (అడ్మిన్) డా. టీ డీ వీ నాయుడు ,డిపార్ట్మెంట్ ఆఫ్ మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు తదితర విభాగాధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధికి దోహదం చేసే బడ్జెట్ : ఐవిపి రాజు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: 2025 ,2026 వార్షిక బడ్జెట్ ఎన్నడూ లేని విధంగా మూడు లక్షలు దాటి ఇవ్వడం అనేది చరిత్ర సృష్టించిందని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు అన్నారు. ఈ బడ్జెట్ ఒకవక్క అభివృద్ధి, ఒకపక్క సంక్షేమం, అన్ని దృష్టిలో పెట్టుకుని , రాష్ట్ర పునర్నిర్మాణానికి పునాదిలా ఈ బడ్జెట్ ఉందని అన్నారు.సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పెన్షన్ 3000 నుంచి 4000 పెంచడం జరిగిందని అన్నారు. ఈ బడ్జెట్ కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా 9407 కోట్ల రూపాయలు పెట్టడం జరిగిందని దీనివల్ల చదువుకునే పిల్లలకు ఉపయోగపడుతుందని అన్నారు. అన్నదాత సుఖీభవ అనే కార్యక్రమం పెట్టి 6,300 కోట్ల రూపాయలు పెట్టడం జరిగిందని ప్రతి రైతుకి 20000 రూపాయలు చొప్పున ఇచ్చి వారిని ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ బడ్జెట్లో ప్రధానంగా స్వయం సహాయ సంఘాల మహిళల గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రంలో స్వయం సహాయ సంఘాల కార్యకలాపాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని, రాష్ట్ర ఆర్థిక, రాజకీయ, కార్యకలాపాలను ప్రభావితం చేసే అంతగా డ్వాక్రా సంఘాలు అభివృద్ధి చెందాయని బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి ప్రస్తావించడం డ్వాక్రా మహిళల పట్ల ప్రభుత్వానికి ఉన్న దృక్పథాన్ని తెలియజేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కర్రోత్ నర్సింగరావు, బొద్దుల నర్సింగరావు, ఆల్తి బంగారు బాబు, అవనాపు విజయ్, పిల్ల విజయ్, కుమార్, కనకల మురళి, తదితరులు పాల్గొన్నారు.

గురువారం సెలవును మంగళవారంకు మారుస్తూ తీర్మానం చేసిన నాయిబ్రాహ్మణ సంఘం

కార్పొరేట్ సంస్థల అడుగుతో నాయి బ్రాహ్మణుల మనుగడకే ముప్పని సంఘం ఆవేదన

విశాలాంధ్ర -కొత్తవలస : హెయిర్ కట్, షేవింగ్ తదితర సేవలందించే నాయిబ్రాహ్మణులు ఇప్పటివరకూ కొత్తవలస మండలంలో గురువారం కొన సాగుతున్న సెలవును మంగళ వారానికి మారుస్తున్నట్లు కొత్త వలస మండల నాయి బ్రాహ్మణ సర్వసభ్య సమావేశంలో సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానిస్తూ ప్రకటించారు. సంఘ గౌరవ అధ్యక్షులు తెలకరావు అప్పారావు ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షులు వద్దాది శంకర్రావు అధ్యక్షతన కొత్తవలస జంక్షన్లోని నాయిబ్రాహ్మణ సంఘ భవనంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వద్దాది శంకర్రావు మాట్లాడుతూ సంఘం దృఢంగా ఉండాలి అంటే సభ్యులందరూ కలిసికట్టుగా ఉండాలని, ప్రస్తుతం నాయి బ్రాహ్మణుల వృత్తిలోకి కార్పొరేట్ సంస్థలు కూడా అడుగుపెడుతున్నాయని వారితో పోటీపడే విధంగా అందరూ వృత్తి నైపుణ్యత పెంచుకోవాలని, కష్టపడి పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నాయిబ్రాహ్మణుల సంక్షేమం కోసం బడ్జెట్లో నిధులు కేటాయించడంతో పాటూ, రానున్న రోజుల్లో ఆదరణ 3 పథకంతో నాయి బ్రాహ్మణులకు లబ్ధి చేకూరే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మల్లువలస సత్తిబాబు, ఉపాధ్యక్షులు రేగ ప్రసాద్, కోశాధికారి పట్నాల కృష్ణప్రసాద్, సహకార దర్శి తెలకరావు దేవుళ్ళు, మండల కన్వీనర్ తెలకరావు సుందర్రావు, ఉప గౌరవఅధ్యక్షులు జి.ఎం.జి.పరమేశ్వరరావు, సంఘ సలహాదారులు గోలజాపు గౌరీ, వెంకటరమణ, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మొదటి ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర -వేపాడ : మండల కేంద్రమైన వేపాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు మొదటి రోజు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు, బక్కు నాయుడుపేటలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల, ఆదర్శ పాఠశాల విద్యార్థులు కలిపి మొదటి రోజు తెలుగు పరీక్షను వ్రాశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గల పరీక్షా కేంద్రంలో 267 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాయాల్సి ఉండగా శనివారం జరిగిన పరీక్షకు 254 మంది విద్యార్థులు హాజరై పరీక్ష రాయగా 13 మంది విద్యార్థులు హాజరు కాలేదని పరీక్షా కేంద్రం ఇన్విజిలేటర్ భాస్కర్ రావు తెలిపారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మొక్కనాటిన సిఐ

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో శనివారం స్థానిక జిల్లా పరిషత్తు హైస్కూ ఆవరణలో ఉన్న అంగన్వాడీ కేంద్రం-5 లో ఈనెల ఒకటవ తేదీ నుండి ఎనిమిదవ తేదీ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మొదటిరోజు స్థానిక అంగనవాడి కేంద్రంలో బొబ్బిలి రూరల్ సీఐ కే నారాయణరావు మొక్కను నాటారు. ఈయనతో స్థానిక ఎస్సై బి. సాగర్ బాబు, అంగన్వాడీ కార్యకర్తలు వై శ్రీదేవి, జి లక్ష్మి, అంగన్వాడి ఆయా లక్ష్మి పాల్గొన్నారు.

చిన్న చిన్న ప్రయోగాల ద్వారాగా శాస్త్రవేత్తలుగా మారుతారు

డీఈఓయు మాణిక్యంనాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విద్యార్థులు సైన్స్ పై అవగాహన పెంచుకొని చిన్నచిన్న ప్రయోగాలు చేయడం ద్వారా రానున్న కాలంలో శాస్త్రవేత్తలుగా మారే అవకాశం ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి యు మాణిక్యం నాయుడు అన్నారు.శనివారం జిల్లాస్థాయి సైన్స్ దినోత్సవాన్ని సైన్స్ అధికారి టి రాజేష్ ఆధ్వర్యంలో పట్టణంలో కంటోన్మెంట్ వద్ద ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఈఓ యు మాణిక్యం నాయుడు మాట్లాడుతూ విద్యార్థులంతా చిన్ననాటి నుండే సైన్స్ పై ఆసక్తి పెంచుకోవాలన్నారు. సర్ సివి రామన్ అది తక్కువ ఖర్చుతో రామన్ ఎఫెక్ట్ కనుక్కొని నోబుల్ బహుమతి పొందారన్నారు. అనంతరం సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ ఏ రామారావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్న చిన్న సైన్స్ ప్రయోగాలు చేసేందుకు ప్రయత్నం చేయాలన్నారు.అలాగే సమాజంలో జరిగే సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నించాలన్నారు. నూతన టెక్నాలజీ పై ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం వికసిక్ భారత్ అనే అంశంపై క్విజ్ , సెమినార్ పోటీలను నిర్వహించారు. ఫిబ్రవరి 28న మండల స్థాయిలో జరిగిన క్విజ్ పోటీలలో ప్రస్తుతం జరిగిన సెమినార్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో విజయనగరం బొబ్బిలి డిప్యూటీ డి ఈ ఓ లు కె వి రమణ, కే మోహన్ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డుకు ఘనంగా వీడ్కోలు

ఆత్మీయ వీడ్కోలు సభలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సుదీర్ఘ కాలం పోలీసుశాఖలో బాధ్యతాయుతంగా ఎంతో క్రమ శిక్షణతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణచేసిన హోంగార్డు బొత్స సుందరరావుకు జిల్లా పోలీసు శాఖ తరుపున జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలో మార్చి 1న ఘనంగా "ఆత్మీయ వీడ్కోలు" పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ పోలీసుశాఖకు మంచి సేవలను అందించి ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డు బొత్స సుందరరావుకు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు విధులను నిర్వహించడంలో క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేసి, ఇతర పోలీసు ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారన్నారు. పోలీసు ఉద్యోగంలో ప్రతీరోజూ ఒక కొత్త రకమైన సవాలు ఎదురవుతూనే ఉంటుందని, వాటిని సమయస్ఫూర్తితో ఎదుర్కొని, సవాళ్ళను అధిగమించాల్సి ఉంటుందన్నారు. అటువంటి సవాళ్ళను ఎదుర్కొని 37 సం.లు పని చేయడంఅభినందనీయమని హోంగార్డు సుందరరావు సేవలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కొనియాడారు. అనంతరం, ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డు సుందరరావు దంపతులను జిల్లా పోలీసుశాఖ తరుపున ఆత్మీయ వీడ్కోలు" పలికారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్సు ఇన్చార్జ్ ఆర్ఐ ఆర్.రమేష్ కుమార్, హోంగార్డు కుటుంబ సభ్యులు, ఇన్చార్జ్ హెచ్సీలు రాజు, శ్రీనివాసరావు పాల్గొని, ఉద్యోగ విరమణ చేసిన హోంగార్డు సుందరరావుకు శుభాకాంక్షలు తెలిపారు.

సమ్మర్ క్రాస్ ప్రోగ్రాం ఎంపీడీవో ప్రారంభం

విశాలాంధ్ర-మెంటాడ : స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద క్రాస్ ప్రోగ్రాం వాహనాన్ని ఎంపీడీవో. భానుమూర్తి.పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో భానుమూర్తి మాట్లాడుతూ.. వేసవిని దృష్టిలో పెట్టుకొని మండలంలోని మరమ్మతులకు గురైన బోరుబావులు, రక్షిత నీటి పథకాలను వెంటవెంటనే క్రాస్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా మరమ్మత్తులు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. తాగునీటి ఎద్దడి నివారణకు అన్ని చర్యలు జాగ్రత్తగా తీసుకోవాలని, తాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఎంపీడీవో. భానుమూర్తి పేర్కొన్నారు. మండలంలోని బోరు బావుల నుంచి నీరు రాక పోయినా.. మరమ్మతులకు గురైన వెంటనే గౌరవ సర్పంచులు, ఎంపీటీసీలు ఎంపీడీవో ఆఫీస్ లో ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏ ఈ ఏ. సవీన్ మాట్లాడుతూ... 36 రోజులపాటు క్రాస్ ప్రోగ్రాం నిర్వహిస్తామని అన్నారు. నాలుగు లక్షల రూపాయలు మెటీరియల్ అవసరమని ప్రతిపాదనలు పంపామని, త్వరలో మెటీరియల్ వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమాన్ని మండలంలో అన్ని పంచాయతీ సర్పంచులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని భానుమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి విమల కుమారి, సీనియర్ అసిస్టెంట్ శర్మ సీసీ అప్పలరాజు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పుణ్యగిరి ఉమాకోటి లింగేశ్వర స్వామి హుండీ ఆదాయం రూ. 5,72,327లు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మహాశివరాత్రి సందర్భంగా పుణ్యగిరి ఉమాకోటి లింగేశ్వర స్వామి ఆలయం దార గంగమ్మ ఆలయాల ద్వారా భక్తులు హుండీలో వేసిన ఆదాయాన్ని శనివారం దేవాదాయ కార్యనిర్వాహణాధికారి కే నాగేంద్ర ఆధ్వర్యంలో లెక్కించారు. పుణ్యగిరిశివాలయం వద్ద హుండీ ఆదాయం రూ 5,72,327లు మరియు దార గంగమ్మ ఆలయం హుండీ ఆదాయం రూ 42,091లు కలిపి మొత్తం హుండీ ఆదాయం రూ 6,14,418లు లభించిందని ఆయన తెలిపారు. హుండీ లెక్కింపును కొట్టం కోటమ్మ ఆలయ ఈ ఓ, జి. శ్రీనివాస్, పుణ్యగిరి ఈవో నాగేంద్ర పర్యవేక్షణలో అమ్మవారి దేవస్థానం సిబ్బంది, విజయనగరం పైడిమాంబ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

జన ఔషది ప్రచార ర్యాలీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలోని కామాక్షినగర్లో శనివారం జన ఔషది ప్రచార ర్యాలీ జరిగింది. ప్రధానమంత్రి భారతీయ జనఔషధి కేంద్రం వారోత్సవాలలో భాగంగా స్థానిక సాయి కృష్ణా వాకర్స్ క్లబ్, రెడ్ క్రాస్ సొసైటీ, జన ఔషది కేంద్రం సంయుక్తంగా ఈ ర్యాలీ నిర్వహించాయి. అందుబాటు ధరల్లో లభించే జన ఔషది మందులను ప్రతీ ఒక్కరూ కొనుగోలు చేసి ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నినాదాలు చేశారు. ఈ ర్యాలీ కామాక్షి నగర్, అయ్యన్న పేట తదితర ప్రాంతాల్లో జరిగింది. ఈ ర్యాలీ లో రెడ్ క్రాస్. చైర్మన్ కె.ఆర్.డి. ప్రసాద్, సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ పూర్వపు అధ్యక్షుడు తిరుపతి రావు, బాలు , సామాజిక కార్యకర్త దాసరి యోగేష్, జన ఔషధి నోడల్ అధికారి రామతోట రాజేష్, తదితరులు పాల్గున్నారు.

జ్ఞాన జ్యోతి స్కూల్లో ఘనంగా సైన్స్‌డే వేడుకలు

విశాలాంధ్ర-రాజాం : రాజాం జ్ఞానజ్యోతి స్కూల్‌లో కరస్పాండెంట్ నడికుప్పల తారకేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన జాతీయ సైన్స్ డే వేడుకలకు ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు సుమారు 50 ప్రాజెక్టులు తయారు చేశారు. తయారుచేసిన ప్రాజెక్టులను తల్లిదండ్రులు చూసి, విద్యార్థుల విజ్ఞాన నైపుణ్యం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిడిపిఓ జాగాన ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

విశాలాంధ్ర-బొబ్బిలి : ఈనెల 1 నుండి ఈనెల 8 వరకు అంతర్జాతీయ మహిళా దినోత్స వారోత్సవాలు సందర్భంగా శనివారం సిడిపిఓ జాగాన విజయలక్ష్మి ఆదేశాల మేరకు మండల, పట్టణ పరిధిలో పలు అంగన్వాడి కేంద్రాల్లో హై స్కూల్ కిషోర్ బాలికల చేత సైకిల్ ర్యాలీ నిర్వహించారు. సైకిల్ ర్యాలీకి విద్యార్థులు ఉండే విశేష స్పందన లభించింది. ఈ సైకిల్ ర్యాలీలో టిడిపిఓ జాగాన అలజంగి గ్రామంలో జరుగుతున్న మహిళా దినోత్సవ వారోత్సవాలు కార్యక్రమంలో స్థానిక అంగనవాడి కార్యకర్తలు నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొని హైస్కూల్ కిషోరి బాలికలతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ జాగాన మాట్లాడుతూ బాల బాలికలు నైతిక విలువలతో కూడిన విద్య తో మంచి ఉద్యోగాలు సాధించి సమాజానికి కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. వయసు నిండకుండా వివాహాల జోలికి వెళ్లొద్దని వివాహ వయసు వచ్చిన తర్వాతే వివాహాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులతోపాటు అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు సెక్టార్ సూపర్ వైజర్స్ పాల్గొన్నారు.

ఈనెల 3న జరుగు దివిస్ ల్యాబ్ క్యాంపస్ డ్రైవ్ సద్వినియోగం చేసుకోండి

రాజా కాలేజ్ ప్రిన్సిపాల్ వీరేంద్రకుమార్

విశాలాంధ్ర-బొబ్బిలి : రాజా ఆర్ ఎస్ ఆర్ కె రంగారావు కళాశాలలో ఈనెల 3న సోమవారం దివిస్ లాబ్స్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వీరేంద్ర కుమార్ తెలిపారు. ఈఅవకాశాన్ని అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఇంటర్వ్యూ లో సెలెక్ట్ అయిన వారిని క్వాలిటీ కంట్రోల్, క్వాలిటీ ఎనాలిసిస్ లేదా ప్రొడక్షన్ యూనిట్ లో ఉద్యోగాలు ఉంటాయని, ఈ ఇంటర్వ్యూ కు బి.ఎస్సీ కెమిస్ట్రీ, ఎం.ఎస్సి ఆర్గానిక్ లేదా ఎనాలిటికల్ కెమిస్ట్రీ, బి.టెక్ కెమికల్ ఇంజనీరింగ్, బి.ఫార్మసీ మేల్ విద్యార్థులు అర్హులని తెలిపారు. 2000 సంవత్సరం నుండి 2005 లోపుగా పై కోర్సులను పూర్తి చేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని తెలిపారు.ఈ డ్రైవ్ లో పాల్గొనదలచిన విద్యార్థులు వారియొక్కఒరిజినల్ సర్టిఫికెటట్స్, జిరాక్స్ సెట్, బయో డేటా, రెండు పాసుపోర్టు సైజ్ ఫోటోస్ తో పాటుగా ఉదయం 9గం లకు కళాశాల కు అటెండ్ అవ్వవలసింది గా తెలిపారు. ఈ డ్రైవ్ కు సంబంధించి ఏమైనా అదనపు ఇన్ఫర్మేషన్ కావలిసి కళాశాల ట్రైనింగ్ , ప్లేసెమెంట్ ఆఫీసర్ ఎన్. శరత్ కుమార్, 81860 92999 ను సంప్రదించాలని తెలిపారు.

శ్రీ సాయి కృష్ణా వాకర్స్ క్లబ్ అద్వర్యంలో అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: ప్రపంచ పౌర దినోత్సవం మరియు జనౌషధి వారోత్సవాలు సందర్భంగా శనివారం ఉదయం సాయికృష్ణ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు తాడ్డి ఆదినారాయణ అద్వర్యంలో అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న జగదాంబ నగర్, వరలక్ష్మి నగర్ ఎల్. బి.జి. నగర్ ప్రాంతంలో ప్రజలకి అవగహస కోసం క్లబ్ సభ్యులు మరియు జనౌషధి కేంద్రం సభ్యులతో అవగహన ర్యాలీని నిర్వహించారు. ఈసందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ -102 ఎలక్ట్ గవర్నర్ ఆరికతోట తిరుపతి రావు మాట్లాడుతూ ప్రపంచ పౌర దినోత్సవం సందర్భంగా ప్రజల్లో అనుకోని ప్రమాదాలు, ప్రకృతి వైపారిత్యాల పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ అవగాహనా ర్యాలీని నిర్వహించామని, అలాగే కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన అన్నివర్గాల ప్రజానీకం అందుబాటులో ఉన్న మందుల ధరలతో వినియోగించు కోవాలనే మంచి ఉద్దేశ్యంతో జనఔషదీపై అవగాహన కోసం ర్యాలీని నిర్వహించామని తెలిపారు.కార్యక్రమంలో క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్. ప్రకాశరావు మాష్టారు,మాజీ క్లబ్ అధ్యక్షులు సి. హెచ్. రమణ,ఉపాధ్యక్షుడు పల్లూరి శ్రీనివాసరావు,క్లబ్ కోశాదికారి ఆర్.సి.హెచ్. అప్పలనాయుడు,క్లబ్ పెద్దలు కోట్ల సత్యనారాయణ, పెనుమత్స అప్పలరాజు, జె. వి.ఎస్. ప్రసాద్ తదితర సభ్యులు భారీగా పాల్గొన్నారు.

జాగరంలో శ్రీపైడితల్లెమ్మ ప్రతిష్టా మహోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-జామి : మండలంలోని జాగరం గ్రామంలో గ్రామ దేవత శ్రీపైడితల్లెమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టామహోత్సవాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు ఈఉత్సవాలను నిర్వహించనున్నారు. శనివారం విగ్రహాలను గ్రామంలో భారీ ఊరేగింపు చేసారు. ఊరేగింపులో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడమే కాకుండా పెద్ద ఎత్తున భాణాసంచాను కాల్చారు. అనంతరం విగ్రహాలను ఆలయానికి తీసుకువచ్చారు. ఇక ఆదివారం పలు పూజాకార్యక్రమాలు, హోమాలు జరుగుతాయి. సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలుతోపాటు కలశ, విగ్రహాల ప్రతిష్టా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. మద్యాహ్నం భారీ అన్నధాన వితరణ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. సాయంత్రం ఎడ్లబళ్ళ పరుగుపందాల పోటీలను నిర్వహించి నగదు బహుమతులను అందజేయనున్నారు. రాత్రికి గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసామని ఆలయ నిర్వాహకులు, ఉత్సవకమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు.

గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం

విశాలాంధ్ర-మెరకముడిదాం : మండలంలో బ్రుసెల్లోసిస్ వ్యాధి టీకాల కార్యక్రమం మార్చి 1 నుండి 31వరకు జరుగును. ఈరోజు గర్భం గ్రామంలో 594 పశువులకు గాలి కుంటువ్యాధి టీకాలు, 20 ఆడ పెయ్యలకు బ్రుసెల్లోసిస్ టీకాలు వేయడం జరిగిందని మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ సిహెచ్.హైమావతి తెలియజేశారు. ఈవ్యాధి పలస పాడి పశువుల కాళ్ళు గిట్టల్లో పుండ్లు మరియు నాలుక మీద పుండ్లు అవ్వటం వలన సరిగ్గా నడవలేకపోవటం, నోటి నుంచి అధిక చొంగ రావటం తద్వారా మేత సరిగ్గా మేయకపోవటం వలన నీరసం ఏర్పడి తద్వారా పాల ఉత్పత్తి తగ్గటం మరియు ఎద్దులో పని చేసే సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడమే కాకుండా పాలు త్రాగే దూడల్లో మరణాలు సంభవించటం తద్వారా రైతులకు తీవ్రమైన ఆర్థిక నష్టం కూడా కలుగుతుందని,వీటన్నింటిని నివారించాలంటే టీకా ఒకటే మార్గమని మండల పశు వైద్యాధికారిణి చెప్పారు. కావున రైతులందరూ మీ గ్రామంలో టీకాలు వేసినప్పుడు తప్పకుండా మీ పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయంచుకోవాలని సూచించారు.

సెమినార్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-తెర్లాం : జిల్లా స్థాయి జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సెమినార్ పోటీల్లో తెర్లాం కేజిబివి పాఠశాలలకు చెందిన 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎమ్. కీర్తి రెండవ స్థానంలో నిలిచిందని కస్తూరిభ ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది అభినందించారు. కస్తూరిబా ప్రిన్సిపాల్ ఎమ్.ఆదిలక్ష్మి విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు.